## 9.(42)

దా.కీ :91

1. సర్వోన్నతుని చాటున నివసించెడి వాడె సర్వశక్తుని నీడను
   విశ్రమించును పరమ ధన్యత యిదియే

పల్లవి: తన రెక్కల క్రింద ఆశ్రయము తన రెక్కలతో కప్పును

2. ఆయనే నా ఆశ్రయము నా కోటయు దుర్గమును
   ఆయన సత్యము నా కేడెమును నేనమ్ముకొను దేవుడు ॥తన॥

3. పగటి బాణముకైన రాత్రి భయమునకైన
   చీకటిలో తిరుగు తెగులుకైన నేనేమి భయపడను ॥తన॥

4. వేయి పదివేలు కుడి ప్రక్కను కూలినను
   దయచూపు దేవుడు నీకుండ అపాయము రాదు ॥తన॥

5. నీ ప్రభువాశ్రయమే యెహోవా నివాసం
   అపాయము తెగులు – నీ గుడారము సమీపించవు ॥తన॥

6. నీదు మార్గంబులలో నిన్ను దూతలు కాయున్
   పాదములకు రాయి తగులకుండ నిన్నెత్తుకొందురు ॥తన॥

7. కొదమ సింహముల నాగుపాముల నణచెదవు
   అతడు నా నామము నెరిగెను అతని తప్పించెదను ॥తన॥

8. అతడు నను ప్రేమించెన్ నామమున మొరపెట్టెన్
   అతని విడిపించి ఘనపరతున్ అతని కుత్తరమిత్తున్ ॥తన॥